# సంక్షేమ పథకాలే గెలుపునకు నాంది



కమాల్‌పూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



పుల్జాలలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న పోకల మనోహర్

అచ్చంపేట రూరల్, అక్టోబర్ 21 : బీఆర్‌ఎస్ అభ్యర్థి గువ్వల బాలరాజు విజయం కోసం ప్రతి బీఆర్‌ఎస్ కార్యకర్త కృషి చేయాలని రైతుబంధు జిల్లా అధ్యక్షుడు పోకల మనోహర్ అన్నారు. శుక్రవారం మండలంలోని పల్కపల్లి, పుల్జాలలో పర్యటించి గ్రామాల బూత్ లెవల్ బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. బీడు భూములుగా ఉన్నా నియోజకవర్గంలోని భూములకు సాగునీరందించి తీరుతామన్నారు. ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే విప్ గువ్వల లక్ష్యమన్నారు. రాబోవు శాసన సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలను తెలియజేస్తూ దిశానిర్ధేశం చేశారు. గ్రామాల్లో జరిగిన బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతిఇంటింటికీ తెలంగాణ ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందాయని వాటిని ఇంటింటికీ వెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశంలోనే అన్నిరంగాల్లో తెలంగాణ ముందంజలో ఉందని అభివృద్ధికి బాటలు వేసిన సీఎం కేసీఆర్‌ను మరోమారు బలపరుచుకొని అభివృద్ధిలో భాగస్వాములం కావాలన్నారు. బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పర్వతాలు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ గత పదేండ్ల నుంచి తెలంగాణలో అన్నివర్గాల ప్రజల అభివృద్ధికి పథకాలను ప్రవేశపెట్టి కుటుంబాలు బలోపేతమయ్యే దిశగా అడుగులు వేసిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శాంతాలోక్యానాయక్, పీఏసీసీఎస్ డైరెక్టర్ సురేశ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల వర్కింగ్ తిరుపతియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌తోనే గ్రామాలభివృద్ధి

చారకొండ, అక్టోబర్ 21 : బీఆర్‌ఎస్‌తోనే గ్రామాలు అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నాయని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్ అన్నారు. శనివారం మండలంలోని కమాల్‌పూర్, బొమ్మలగుడిసెలు, తుర్కలపల్లి గ్రామాల్లో విప్ గువ్వల బాలరాజు మద్దతుగా బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. సీఎం కేసీఆర్‌తోనే గ్రామాల రూపురేఖలు మారాయని, అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాయని చెప్పారు. అచ్చంపేటలో గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. కార్యక్రమంలో సర్పంచులు అలివేలు శ్రీనునాయక్, లక్ష్మమ్మ, బీఆర్‌ఎస్ నాయకులు రాంకొండ, రమేశ్, శేఖర్, యాదగిరి, శ్రీకాంత్, మధు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

### గులాబీజెండా ఎగురడం ఖాయం

వంగూరు, అక్టోబర్ 21 : కాంగ్రెస్ ఎన్ని కుట్రలకు తెరలేపిన అచ్చంపేటలో గులాబీ జెండా ఎగురడం ఖాయమని మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. గత పాలకులు అచ్చంపేట అభివృద్ధిని గాలికొదిలేసి స్వార్థపు రాజకీయాలు చేశారన్నారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొందిన విప్ గువ్వల బాల్‌రాజు ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. పెద్దెత్తునా సాగునీటిని అందించి బీడు భూములను సాగులోకి తీసుకొచ్చిన ఘనత విప్ గువ్వలకే దక్కిందన్నారు.ముఖ్యంగా మండలంలోని అన్ని గ్రామీణ రోడ్లను బీటీగా మార్చడంతో పాటు సీసీ రోడ్లతో అద్దంలా మారాయన్నారు. దుంధుభీ వాగులో చెక్‌డ్యాంలను నిర్మించి భూగర్భజలాలు పెరగడంతో రైతులు సంతోషంగా పంటలను సాగు చేసుకుంటున్నారన్నారు. చేసిన అభివృద్ధిని గుర్తించని కాంగ్రెస్ నేతలు నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. వారు ఎన్ని మాయమాటలు చెప్పిన ప్రజలు విప్ గువ్వల వెంటే ఉన్నారని ఆయన పేర్కొన్నారు.

### బల్మూరులో..

బల్మూరు, అక్టోబర్ 21 : తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే గెలుపునకు నాందీ కావడం జరుగుతుందని బీఆర్‌ఎస్ నాయకుడు రాజేందర్‌గౌడ్, జగదీశ్వర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, నాగయ్య, తిరుపతయ్యలు శనివారం అన్నారు. ఈనెల 26న సీఎం కేసీఆర్ సభకు హాజరవుతాన్నారు. అచ్చంపేట ఎమ్మెల్యేగా మూడోసారి గువ్వల బాలరాజు గెలువడం ఖాయమన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుట్రలు చేసిన గువ్వల గెలుపును ఎవరు అపలేరని వారు సూచించారు.

# పూజలందుకోంటున్న ఆదిశక్తి

అమ్రాబాద్, అక్టోబర్ 21 : అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో దేవీ శరన్నవరాత్రులు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అమరేశ్వరాలయంలో, దండోరా కాలనీలో దండోరా యూత్ ఆధ్వర్యంలో, పదరలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో శనివారం లలిత త్రిపుర సుందరీదేవీగా అలంకరించారు.

### పూజలు చేసిన గువ్వల

బల్మూరు, అక్టోబర్ 21 : దేవీనవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం లలిత త్రిపురసుందరీ దేవీగా అమ్మవారు ఏడో రోజు భక్తులకు దర్శనం ఇచ్చింది. జీనుకుంట, గోదల్, మహదేవుపూర్, మంగళకుంటపల్లి, తుమ్మెన్‌పేట, కొండనాగుల, బల్మూరు, పోలిశెట్టిపల్లిలో మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలను చేశారు.

### ఉమామహేశ్వరాలయంలో..

అచ్చంపేట రూరల్, అక్టోబర్ 21 : శ్రీశైల ఉత్తర ద్వారంగా బాసిల్లుతున్న మండలంలోని రంగాపూర్ శివారులోని ఉమామహేశ్వరాలయంలో దుర్గామాత దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఏడో రోజు భక్తులు దర్శించుకొని పూజలు చేశారు.

### రాజరాజేశ్వరీదేవీగా

ఉప్పునుంతల, అక్టోబర్ 21: దేవీనవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 7వ రోజు శనివారం అమ్మవారు రాజరాజేశ్వరీ దేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల శివాలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారికి భక్తులు కుంకుమార్చన, మహానివేదన, మహామంగళహారతి, మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు.

### చారకొండలో

చారకొండ, అక్టోబర్ 21 : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చారకొండ, జూపల్లి, గోకారం తదితర గ్రామాల్లో ప్రత్యేక మండపంలో కొలువుదీరిన అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. అమ్మవారికి సాముహిక కంకుమార్చనలు, అభిషేకం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.



చారకొండలో భక్తులకు అన్నదానం..



ఉప్పునుంతలలో రాజరాజ్వేరిదేవీగా..



లింగాలలో లలిత త్రిపుర సుందరీదేవీగా..



అమ్రాబాద్ : ఏమిరెడ్డిపల్లిలో..

### లింగాలలో..

లింగాల, అక్టోబర్ 21 : శనివారం దుర్గామాత అమ్మవారు లలిత త్రిపుర సుందరీదేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా భక్తులు, మహిళలు దుర్గామాతకు లలిత త్రిపుర సుందరీదేవీగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. కోలాటాలు జాగరణ చేస్తున్నారు.

### వంగూరులో

వంగూరు, అక్టోబర్ 21 : శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొల్పిన దుర్గామాత వద్ద ప్రజలు ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. మండలకేంద్రంతో పాటు రంగాపూర్, తిప్పారెడ్డిపల్లి, డిండిచింతపల్లి ఆయా గ్రామాల్లో శుక్రవారం పూజలు చేశారు.

## అంతరాష్ట్ర చెక్‌పోస్టు తనిఖీ చేసిన కలెక్టర్



మన్ననూర్ చెక్‌పోస్టు పరిశీలిస్తున్న కలెక్టర్ ఉదయ్‌కుమార్

అమ్రాబాద్, అక్టోబర్ 21 : తెలంగాణాలో ఎన్నికల నేపథ్యంలో మండలంలోని మన్ననూర్ మృగవాని రెస్టారెంట్ వద్ద అంతరాష్ట్ర చెక్‌పోస్టు ఏర్పాటు చేశారు. శనివారం కలెక్టర్ ఉదయ్‌కుమార్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌తో కలిసి అంతరాష్ట్ర చెక్‌పోస్టును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో నగదు, బంగారం తరలించకుండా వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించాలని పోలీస్ సిబ్బందికి తెలిపారు. విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో తనిఖీలకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా వాహనాల తనిఖీలకు వాహనాదారులు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పోలీస్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో ఆరోగ్యానికి మేలు

బల్మూరు, అక్టోబర్ 21 : క్రీడలతో ఆరోగ్యానికి మేలు జరగుతుందని పీజేఆర్ గ్రూపు అధినేత, బీఆర్‌ఎస్ పార్టీ నాయకుడు జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గోదల్‌లో పీజేఆర్ గ్రూప్ ఆధ్వర్యంలో క్రికెట్, వాలిబాల్ పోటీలను ఆయన తిలకించారు. దసరా సందర్భంగా పోటీలను నిర్వహించారన్నారు. పోటీల్లో పాల్గొనే జట్లు సోదరాభావంతో క్రీడలు అడాలని ఆయన సూచించారు. క్రీడలను అడడం వలన మనస్సుఎంతో ప్రశాంతంగా ఉంటుందని ఆయన వివరించారు. కార్యక్రమంలో క్రీడాకారులు రాజేశ్వర్‌రెడ్డి, ముస్తాక్, నాగార్జున, సోమలింగం, ఎర్రయ్య, బంగారి తదితరులు ఉన్నారు.

## ఎప్పటికప్పుడు నివేదిక సమర్పించాలి

**ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్**



ఎన్నికల నియమాళిపై నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతున్న దృశ్యం

నాగర్‌కర్నూల్, అక్టోబర్ 21 : ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించి నివేదిక సమర్పించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ సూచించారు. శనివారం హైదరాబాద్ నుంచి జిల్లా ఎన్నికల అధికారులు, నోడల్ అధికారులతో ఎన్నికల నిర్వహణ, సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీకి వచ్చే దరఖాస్తులను సైతం ఎప్పటికప్పుడు అనుమతులు మంజూరు చేసి రాజకీయ పార్టీలకు నమ్మకాన్ని కల్పించాలని తెలిపారు. సీ-విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను నిబంధనల ప్రకారం పరిష్కరించడమే కాకుండా ప్రజల్లో విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. సర్వైకల్ స్టాటిస్టిక్ టీం, ఫ్లయింగ్ స్క్వాడ్ ద్వారా సీజ్ చేసిన డబ్బులు, ఆభరణాలు ఎన్నికలకు సంబంధం లేకుండా ఉంటే తగిన ఆధారాలు చూపిస్తే కమిటీ ద్వారా పంచనామా చేసి విడుదల చేయాలని సూచించారు. సీజ్ చేసే సమయంలో సంబంధిత వ్యక్తికి ప్రామాణిక రశీదు ఇవ్వాలని ఆదేశించారు. కొత్త ఓటర్లకు ఎపిక్ కార్డులను పంపిణీ చేయాలని సూచించారు. మన్ననూర్ అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ.. జిల్లాలో ఎన్నికల నియమావళి పకడ్బందీగా అమలు చేయడం జరుగుతుందన్నారు. కొత్త ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకున్న దరఖాస్తులు పరిష్కరించి కొత్త వారికి ఎపిక్ కార్డులు ముద్రించి పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారిని సూచించారు. ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, అచ్చంపేట ఆర్డీవో గోపిరామ్, అదనపు కలెక్టర్లు కుమార్ దీపక్, సీతారామారావు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్ల పనితీరుపై అసంతృప్తి..

వీపనగండ్ల, అక్టోబర్ 21 : ఉపాధిహామీ పథకంలో భాగంగా క్షేత్రస్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్ల పని తీరుపై సోషల్ అడిట్ ప్రొసీడింగ్ అధికారి సయ్యద్ సుల్తాన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని ఉపాధిహామీ పథకంపై సోషల్ అడిట్ నిర్వహించిన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏప్రిల్ 2022 నుంచి మార్చి 2023 వరకు నిర్వహించిన ఉపాధిహామీ పథకంలో భాగంగా మొత్తం 879 పనులకు వేతనం కింద రూ.4,70,51,686.. మెటీరియల్ కింద రూ.78,88,548.. పనుల విలువ కింద రూ.5,49,40,244.. ఖర్చు చేశామన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు క్షేత్రస్థాయిలో నిర్లక్ష్యం వహించినట్లు తెలుస్తుందన్నారు. పెనాల్టీ రూ.17,500.. రికవరీ రూ.1660..ప్రొపస్ వైలెట్ అయినందుకు మొత్తం 39 మందికి షోకాజ్ నోటీసులు అందజేశారన్నారు. కార్యక్రమంలో ఉపాధిహామీ పథకం జిల్లా అంబుడ్స్‌పర్సన్ తదితరులు పాల్గొన్నారు.